

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట



బుధవారం, జనవరి 21, 2026 పేజీలు: 6


# ఊరూరా ఉత్సవాలు

**ఊర్కొండపేట అభయాంజనేయస్వామి రథోత్సవానికి హాజరైన భక్తులు**

**- ఊర్కొండపేటలో అంజన్న రథోత్సవం**

**- ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**



**ఊర్కొండ, జనవరి 20 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాల్లో బ్రహ్మోత్సవాలు, జాతరలు, ఉర్సులు వైభవంగా కొనసాగుతున్నాయి. నాగర్?కర్నూల్? జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహన్ని మేళతాళాల మధ్య తీసుకొచ్చి రథంపై ఉంచారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్?రెడ్డి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అర్చకులు దత్తాత్రేయశర్మ,

-మిగతా 2లో..

**శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో**

# ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



2 లో

**అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే**

# చర్యలు తప్పవు

**-గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష**

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జనవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తో కలిసి చెంచు పెంటలలో అభివృద్ధి కోసం రాష్ట్ర గవర్నర్ విడుదల చేసిన నిధులతో ప్రారంభించిన పనులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

-మిగతా 2లో..

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు**

# పకడ్బందీ ఏర్పాట్లు

**- పాలమూరు యూనివర్సిటీలో భవనాల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్**

**మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )** త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పాలమూరు యూనివర్సిటీలోని పలు భవనాలను పరిశీలించారు. మహబూబ్?నగర్ నగరపాలక సంస్థతో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్?ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని

-మిగతా 2లో..



# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఈ సందర్భంగా ఆయా చెంచుపెంటల్లో ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పని పూర్తి కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు ఈ నెలాఖరులోగా పనులు పూర్తి కాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో పనుల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చెంచుపెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం, కల్పించాలన్నారు.ఆయా చెంచుపెంటల్లో త్రాగునీటి వసతిని పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా మంచినీటి బావులను వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెంచులకు స్కిల్ డెవలప్మెంట్పై శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వృత్తి నైపుణ్య అభివృద్ధి చిందేల ఆర్థికంగా బలపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చెప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్, మిషన్ భగీరథ ఈ ఈ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.

మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లు పై వివరించారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నందున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం, శని, ఆదివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్? అండ్? బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన, దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండేటట్టు చూడాలని అన్నారు. మత్స్య శాఖ అధికారులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియమించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనం

ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండ పైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి., దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. బస్సుల పార్కింగ్ కు, ట్రాఫిక్ నియంత్రణ కు ఆర్.టి.సి, పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు. త్రాగు నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రత కు కావలసిన సిబ్బందిని నియమించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు, పంచాయతీ ఎం.పి.ఓ.లు, పంచాయతీ సిబ్బంది తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డి.పి.ఓ తెలిపారు. దుకాణాల యజమానులు షాపు లు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు చేయాలని, షాప్ ల ముందు

డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలన నాణ్యత ను పరిశీలించాలని ఆదేశించారు.

కొండ పై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు తమ శాఖ తరపున సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తించాలని సూచించారు.

అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, దొంగతనాలు జరుగకుండా గట్టి నిఘా ఉంచుతామని అన్నారు. ఈ జాతర సందర్భంగా 702 పోలీసు సిబ్బందిని 5 సెక్టార్లలో, రెండు షిఫ్టులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల కొరకు 100 సి.సి.టి. వి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మన్యంకొండ ఆలయ ఈ. ఓ శ్రీనివాస రాజు ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమర్థవంతమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

వనపర్తి జనవరి 20.

జిల్లాలోని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమర్థవంతమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, వైద్య, ఆరోగ్య, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితోపాటు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత పరమైన అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని, రహదారులు నిర్మాణాలు, మరమ్మతు చేపట్టే సందర్భంలో స్టాండర్డ్ ఆపరేషన్స్, ప్రొసీజర్కు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించి అట్టి ప్రాంతాలను జాతీయ రహదారుల విభాగం అధికారులతో పాటు, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సందర్శించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై వేగాన్ని కట్టడి చేసేందుకు రాంబల్ స్ట్రిప్స్ అవసరమైన చోట ఏర్పాటు చేయాలని సూచించారు. పెబ్బేరు హైవే పైన మోడల్ స్కూల్ వద్ద, రంగాపురం గ్రామం వద్ద అధిక ప్రమాదాలకు ఆస్కారం ఉన్న నేపథ్యంలో అక్కడ ఫుటోవర్ బ్రిడ్జి ఏర్పాటుకు సిఫారసు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఊరూరా ఉత్సవాలు

ప్రవీణ్?శర్మ, మహేశ్?శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అభయాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆయనకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆయన వెంట నాయకులు అనంద్?కుమార్?, విజయ్?కుమార్?రెడ్డి, వెంకటేష్?, భాస్కర్?, సూరి తదితరులు ఉన్నారు. రథోత్సవం సందర్భంగా కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్?ఐలు కృష్ణదేవ, వీరబాబు, మాధవరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో సత్యచంద్రారెడ్డి, సర్పంచులు రషీద్?, రమేశ్?నాయక్?, మ్యాకల మంజుల, మహేశ్?, బంగారు, రుక్మారెడ్డి తదితరులున్నారు. నాయకులు ద్యాప నిఖిల్?రెడ్డి, వెంకటయ్యగౌడ్?, సత్యనారాయణరెడ్డి, శ్యాంసుందర్?రెడ్డి, అబ్దుల్? సమి, అయూబ్?పాష, శ్రీనివాసులు, సుదర్శన్?రెడ్డి, నాగోజీ, మనోహర్?రెడ్డి, ప్రవీణ్?రెడ్డి, మధురెడ్డి, జగదీశ్వర్? తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

ఫార్మసీ కళాశాల భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, గెస్ట్ హౌజ్ భవనాలను పరిశీలించారు. ఆయా భవనాల్లో కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే అవకాశాలపై సమీక్షించారు. భద్రతా ప్రమాణాలు, వసతులు, సిబ్బంది కదలికలు, పార్కింగ్ వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్?నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా కార్యక్రమం

మహబూబ్ నగర్ జనవరి 20 (ప్రజాజ్యోతి)

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గండి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గ్రామ సర్పంచ్ లేదా సెక్రటరీల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చట్టాలబ్బాయి అవగాహన కార్యక్రమాన్ని అక్కడ ఉన్న ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థి దశ నుండి మన పిల్లలను సరైన మార్గంలో నడిపించాలని మరియు చిన్న వయసులో వివాహాలు చేయరాదు అలాంటి వివాహాలు చేస్తే చట్టపరంగా తగిన జరిమానా తో పాటు శిక్షలు కూడా అమలు అవుతుంది అని వారు తెలియజేశారు ప్రకృతికి అనుకూలంగా మనం మన దినదిన ప్రవర్తన అభివృద్ధి చెందుతున్న కాలంలో కూడా అనాగరికంగా చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయకూడదు మరొక అంశం; చిన్నపిల్లలను పనిలో ఉంచరాదు ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలోనే ఉండాలి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని వారు ప్రజలకు తెలియజేశారు. వృద్ధాప్యంలో కొడుకులు కోడళ్ళు వారిని సరిగ్గా చూసుకోక పోవడం చట్టపరంగా వారికి కూడా తగిన సలహాలు సూచనలు చేసి వృద్ధులకు అని సౌకర్యాలు కల్పించాలని కొడుకులకు కోడళ్ళకు సలహాలు సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈనాటి కాలంలో విద్యార్థులు వయసుకు మించిన పనులు చేస్తున్నారు వారికి అవసరం ఉంటే తప్ప సెల్ ఫోన్లు కంప్యూటర్లు ఇవ్వరాదు మన పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు చదువు కై పాఠశాలకు వెళ్తున్నారా లేదా అనే అంశంపై ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో డి.ఎల్. ఎస్. ఏ కృష్ణయ్య మరియు మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నుండి గీత మరియు మంజుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు యువకులు గ్రామ సెక్రటరీలు వృద్ధులు పాల్గొన్నారు.



# సీఎం కప్2025-26 నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు






**గద్వాల జనవరి 20(ప్రజా జ్యోతి డివిజన్):**
తెలంగాణ సి.యం.కప్-2025-26 క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు సీఎం కప్-2025-26 పోటీలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ,గ్రామ,మండల,జిల్లా స్థాయిలో క్రీడలను విజయవంతంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ,తహసీల్దార్,ఎంఈఓ,పీఈటీలు క్రీడలను నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి, ఒక కమిటీని ఏర్పాటు చేయాలనీ సూచించారు.సీఎం కప్-2025-26 షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు జనవరి 17 నుండి 22 వరకు,మండల స్థాయి/మునిసిపాలిటీ స్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 5 వరకు,జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 20 నుండి 23 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతుందని తెలిపారు.జిల్లాలో సి.యం కప్ 2025-26 క్రీడలలో భాగంగా గ్రామ పంచాయతీ క్లస్టర్ స్థాయిలో జనవరి 21 నుంచి 22, 2026 వరకు గద్వాల,ఆలంపూర్ నియోజకవర్గాలలో సీఎం కప్--2025-26 క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి దశలో జనవరి 21న గద్వాల నియోజకవర్గంలోని గట్టు,కె.టి.దొడ్డి,మల్దకల్ మండలాలలోను,ఆలంపూర్ నియోజకవర్గంలోని అయిజ,వడ్డేపల్లి,రాజోలి,మానపాడు మండలాలలోను క్రీడలు జరుగుతాయని తెలిపారు.రెండవ దశలో జనవరి 22న గద్వాల నియోజకవర్గంలోని గద్వాల,ధరూర్ మండలాలలోను,ఆలంపూర్ నియోజకవర్గంలోని ఆలంపూర్, ఉండవెల్లి,ఇటిక్యాల,ఎర్రవల్లి మండలాలలోను క్రీడలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ క్రీడల నిర్వహణలో క్లస్టర్ ఇన్?చార్జీలు,పీడీలు,పీఈటీలు,పీటీఐలు సమన్వయంతో పనిచేసి క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో క్రీడా ఆసక్తి పెంచడానికి పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్?లైన్ కాపీతో పాటు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని,రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాంశంలోనే పాల్గొనాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9885479896, 9441590842, 9603996900 ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య, ఎం.పి.డి.ఓ లు,ఏం.ఈ.ఓ లు,పి.ఈ.టి లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం

**-59 మందికి గర్భస్థ సమస్యలు**
**-131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు**
**-గర్భిణీ స్త్రీలు 102 అంబులెన్సు సేవలను వినియోగించు కోవాలి**
**-డిప్యూటీ మెడికల్ సూపరింటెండ్ డాక్టర్. శేఖర్**




**నాగర్ కర్నూల్ : 20 జనవరి ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన మహిళా ఆరోగ్య,వైద్య శిబిరం విజయవంతమైందనిఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు.ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా సాధారణ ఆరోగ్యం,గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుతెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ,ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ,వైద్య బృందంశిబిరానికి వచ్చిన 190 మంది మహిళలకు పలు ఆరోగ్య,వైద్య పరీక్షలు నిర్వహించి 59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించి ప్రత్యేకంగా మూత్ర,రక్త,అల్ట్రా సౌండ్ స్కానింగ్,గర్భాశయపు క్యాన్సర్,పరీక్షలు నిర్వహించి అందుబాటులోని మందులు ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికివచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ శృతి,డాక్టర్ శ్రావణి,డాక్టర్కావ్య డాక్టర్ సుదీప్తి,డాక్టర్ మని,డాక్టర్ శిరీషలుపరీక్షించి సూచనలు,చికిత్సలు అందించి గర్భిణీలు సుఖ ప్రసావం పొందేలా చర్యలు తీసుకునిగర్భస్థ సమయంలో,ప్రసవ సమయంలో ప్రసవంఅనంతరం ఆరోగ్యాంగా ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని పురిటి నొప్పులు వచ్చినప్పుడు,ఫిట్స్,బిపి,ఇతర ఆరోగ్య సమస్యల సమయంలో రవాణాకు 108అంబులెన్స్ సేవలు ఉచితంగా పొందాలని,ప్రతిగర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలను పొందాలన్నారు.ఈకార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల,హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఆనంద్,లలిత,రజిత,పద్మ,చిన్న చిన్నమ్మ,సుబేదా,పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి,అనిత,సుజాత,జ్యోతి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-నిబంధనలు పాటిస్తేనే ప్రాణ రక్షణ: ఎస్సై ఏ నాగరాజు**

**చిన్నంబావి,జనవరి 20 (ప్రజా జ్యోతి):**రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా భావించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని చిన్నంబావి ఎస్సై నాగరాజు అన్నారు వెలగొండ గ్రామంలో క్రాస్ రోడ్ వద్ద అరైవ్- అలైవ్. రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్లు ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.వాహనాలు నడిపేటప్పుడు నిర్ణీత వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించడం నాలుగు చక్రాల వాహనాదారులు సీటు బెల్ట్ వినియోగం చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు. మద్యం సేమించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని . చిన్న పార్టీ నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమం ఆధ్వర్యంలో, వెలగొండ గ్రామ క్రాస్?రోడ్ వద్ద గతంలో జరిగిన ప్రాణాంతకమైన మరియు ప్రాణాపాయం లేని ప్రమాద స్థలాన్ని పరిశీలించి, సర్పంచ్ ఉప సర్పంచ్లతో కలిసి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించినందుకు ఎస్సై ఏ. నాగరాజును గ్రామస్తులు అభినందించారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కొండాపూర్ గురుకులం విద్యార్థుల ఎంపిక



**ధన్వాడ జనవరి 20 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని పీఎం శ్రీ కొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై ప్రతిభను చాటారుఈనెల 21 22 23 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించనున్న 69వ ఎస్?జి?ఎఫ్ (బా+బీ) రాష్ట్రస్థాయి అండర్-- 17 సాఫ్ట్?బాల్ పోటీలకు పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఉదయ్ కుమార్ ఓంకార్ సైదులు ఎంపికయ్యారు వీరు ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొననున్నారుఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సాంబియా నాయక్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులుతో పాటు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు

## జోరుగా కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు



**కొల్లాపూర్ జనవరి 20 ప్రజాజ్యోతి**
మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డు శివాలయం ముందు నుండి ముస్లిం శ్మశాన వాటికకు ఈదమ్మ గుడి వరకు వెళ్ళే దారిలో మల్లాపు రాజు కుంట కట్టపై సీసీ సీసీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు ఖాదర్ పాష మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నిరంతరం పట్టణాల అభివృద్ధి వైపు కృషి చేస్తున్నారు,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు ఖాదర్ పాషకు వివరించారు.సీసీ నిర్మాణ పనులను నాణ్యతతో చేయాలని వారు కాంట్రాక్టర్ కు సూచించారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు,వార్డు ప్రజలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంలో ఎస్సై కె.రవి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 20:**
రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఎర్రవల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్ భద్రత గురించి ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి ఫోలిస్ సిబ్బంది రోడ్ ప్రమాదాలు జాగ్రత్తల గురించి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి మరియూ రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ముందు వెనకాల చూసుకొని వెళ్లాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది మరియు ఎర్రవల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గెలిచినా ఓడిన ప్రజల వెంటే మా ప్రయాణం

**-జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి 50,000 విరాళం**

**-గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న. రుద్రమోని. ప్రశాంతి**

చిన్నంబావి, జనవరి 20 (ప్రజాజ్యోతి): చిన్నంబావి మండల పరిధిలోని అయ్యావారిపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి రుద్రమోని, ప్రశాంతి తనవంతు సహకారాన్ని అందించారు. ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో నిజాయితీగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ, గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తన సొంత ఖర్చుతో ?50,000 రూపాయలను స్కూల్ అభివృద్ధికి విరాళంగా అందజేశారు. రాబోయే 26వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ నిధులతో స్కూల్ కాంప్లెక్స్?ను శుభ్రపరచి, పెయింటింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు స్కూల్ హెడ్?మాస్టర్ లక్ష్మణ్ గౌడ్ గారికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి చక్రవర్తి గారు మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరూ గెలుపు కోసం హామీలు ఇస్తారని, అయితే గెలిచినా ఓడినా తమ వంతు ప్రయత్నంగా కన్నతల్లి లాంటి గ్రామానికి సేవ చేయాలనే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గెలుపు--ఓటములు సహజమని, అయితే గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే గ్రామ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సంబంధించి వనపర్తి జిల్లా కలెక్టర్?ను కూడా కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ సేవాభావ కార్యక్రమం గ్రామస్తుల ప్రశంసలను పొందింది.



# మహిళా రిజర్వేషన్‌తో పెరిగిన ఉత్కంఠ

**- మహబూబ్‌నగర్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో బీఆర్ఎస్ టికెట్ కోసం హోరాహోరీ పోటీ**

**మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం రాజకీయ ఉత్కంఠ తీవ్ర స్థాయికి చేరుకుంది. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ డివిజన్ మహిళా రిజర్వేషన్ కేటగిరీకి కేటాయించబడటంతో ఆశావహ నేతల మధ్య పోటీ మరింత వేడెక్కింది. ప్రత్యక్షంగా పోటీ చేయలేని పరిస్థితుల్లో, తమ కుటుంబ మహిళలను అభ్యర్థులుగా నిలబెట్టేందుకు నేతలు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఈ డివిజన్ నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తూ మహేమూద్ అలీ సన, జహంగీర్, హారూన్ రషీద్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే పార్టీ వర్గాల సమాచారం మేరకు అసలు పోటీ మహేమూద్ అలీ సన మరియు జహంగీర్ మధ్యే కేంద్రీకృతమై ఉన్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో తమ కుటుంబ సభ్యుల పేర్లను ప్రతిపాదిస్తూ పార్టీ అధిష్టానం వద్ద లాబీయింగ్ ముమ్మరం చేసినట్లు సమాచారం. 28వ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు గతం నుంచే బలమైన పట్టుండటంతో ఈసారి టికెట్ దక్కించుకోవాలనే ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర, స్థానిక అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలను తమకు అనుకూలంగా చూపిస్తూ ఆయా నేతలు తమ కుటుంబ మహిళా అభ్యర్థులకు టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. కార్యకర్తల మద్దతు కూడగట్టడం, డివిజన్ స్థాయి నాయకులతో సమావేశాలు, పార్టీ పెద్దలను కలవడం వంటి కార్యక్రమాలతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. పార్టీకి దీర్ఘకాలంగా అనుబంధంగా ఉండటం, డివిజన్?లో బలమైన పట్టు కలిగి ఉండటం వల్ల మహేమూద్ అలీ సన తన కుటుంబ మహిళా అభ్యర్థికి టికెట్ దక్కుతుందనే నమ్మకంతో ఉన్నారు. మరోవైపు జహంగీర్ కూడా విస్తృత నెట్‌వర్క్, కార్యకర్తల మద్దతుతో తన కుటుంబ సభ్యుని పేరును ముందుకు తెచ్చి గట్టి పోటీనిస్తున్నారు. హారూన్ రషీద్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రధానంగా పోటీ ఈ ఇద్దరి మధ్యే పరిమితమైందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. డివిజన్‌లో మహిళా ఓటర్ల ప్రభావం, సామాజిక సమీకరణలు, గత ఎన్నికల ఫలితాలు, పార్టీ పట్ల నిబద్ధత, గెలుపు అవకాశాలు వంటి అంశాలను బీఆర్?ఎస్ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమా చారం. పార్టీకి గెలుపు తీసుకురాగల సామర్థ్యం ఉన్న మహిళా అభ్యర్థికే టికెట్ కేటాయించే దిశగా నిర్ణయం ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. టికెట్ కేటాయింపుపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడకపోయినా, మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో 28వ డివిజన్?లో బీఆర్?ఎస్ అభ్యర్థి ఎవరు అనే అంశంపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకునే వరకు ఈ డివిజన్ రాజకీయాలు మరింత వేడెక్కనున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.








## జెటప్రోల్ లోనిఎంపిపిఎస్ పాఠశాలలను విజిట్ చేసిన మండల విద్యాధికారి

**కొల్లాపూర్ జనవరి 20 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలంలో ఉన్న పాఠశాలలు జటప్రోలు సింగవరం గోపులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను విజిట్ చేసిన మండల విద్యాధికారిపాఠశా లలు 2,3,5,10 వ. తరగతుల విద్యార్థులను వారి యొక్క పర్ఫామెన్స్ ను చూడనైనది. విద్యార్థులు ఇంకా మెరుగుపడాల్సి ఉన్నది కావున విద్యార్థులకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని బోధనలు నేర్పించాలని ఆదేశించనైనది. అదేవిధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తప్పకుండా పాస్ అయ్యేవిధంగా చదవాలని. ఉపాధ్యాయులకు మన పెంట్లవెల్లి మండల్ లో ఎస్ ఎస్.సీ లో 100 % పాసవు విధంగా కార్యాచరణ చేపట్టాలని, అంతేకాకుండా ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్స్ అలాగే ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించనైనది. తక్కువగా వచ్చిన విద్యార్థులను క్రమంగా వచ్చినట్లు తగు ఏర్పాటు చేసుకోవాలి మిడ్డే మిల్ పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన సూచి శుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించనైనది. ఇట్టి కార్యక్రమాల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగినది.




## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శ్రీ స్వరూపానంద స్వామి



**మల్దకల్ జనవరి 20(ప్రజా జ్యోతి డివిజన్):**


శ్రీకృష్ణ కాలచక్రం శ్రీకృష్ణ మఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానంద స్వామీజీ మంగళవారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చన నిర్వహించిన అనంతరం స్వామీజీకి మల్దకల్ క్షేత్ర మహిమ గురించి ఆలయ చైర్మన్ వివరించారు. దేవాలయ సమీపంలోని దేవరగట్టుపై 60 అడుగుల ఈశ్వర విగ్రహాన్ని నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం స్వామీజీ భక్తులనుదేశించి మాట్లాడుతూ శ్రీ తిమ్మప్ప స్వామి దర్శనం తన అదృష్టమని అన్నారు. ఇక్కడ త్రిమత సిద్ధాంతం ప్రకారం ద్వైత అద్వైత విశిష్ట అద్వైత సిద్ధాంతాలతో ఇక్కడ పూజలు జరుగుతున్నాయని వచ్చే ఏడు సంవత్సరాలలో ఈ క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. శ్రీ తిమ్మప్ప స్వామి ఇక్కడ అవతరించిన శ్రీ నృసింహస్వామి కూడా తనకు కనిపిస్తున్నాడని ఇక్కడ పెద్ద క్షేత్రంగా భవిష్యత్తులో అలరారుతుందని స్వామీజీ వివరించారు. ఈ కార్యక్రమంలో తంబిహళ్లి పీఠాధిపతి శ్రీ సింధు మాధవ తీర్థులు పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు భక్తులు స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.



## గంధం శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం గ్రామ యువకులు

**కొల్లాపూర్ జనవరి 20 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలంజటప్రోలు గ్రామంలోని ఎస్సీ మాదిగ కాలనీకి చెందిన గంధం శంకర్ గత కొన్ని రోజుల కింద మరణించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. కావునా వారి కుటుంబానికి అండగా నిలవాలన్న గొప్ప ఆలోచనతో. నేడు జటప్రోలు గ్రామంలోని ఎస్సీ మాదిగ కాలనీ యువకులు పెద్దలు వారికి తోచినంతగా డబ్బులు జమ చేసి బాధితులు అయిన శంకర్ కుటుంబ సభ్యులకు ఆయన భార్య గోవిందమ్మ కు అక్షరాల 17వేల రెండు వందల యాభై రెండు రూపాయలను అందజేశారు. కాలనీ యువకులు, శ్రీనివాస్, దశరథం, తరుణ్, హనుమంతు, మద్దిలేటి, మంజునాథ్, కార్తీక్ ఆంజనేయులు, రాజు, నవీన్, శ్రీకాంత్, భాను, ప్రసాద్, శివ, వెంకటేష్. అందజేశారు వారితో పాటుఆర్థిక సహాయానికి సహకరించిన వారు బాలస్వామి (టీచర్), సురేష్ ఉషన్ గోవింద్ బాల పేరు బాలస్వామి దినేష్ ప్రవీణ్ మల్లేష్ కురుమయ్య సర్వేశ్ కురుమయ్య నాగరాజు చక్రవర్తి ధర్మేష్ మాసూమ్ దర్గా స్వామి కురుమూర్తి తదితరులు కూడా వారికి తోచిన ఆర్థిక సాయంఅందజేశారు. వీరిలో అందరూ కూడా100,నుంచి 1500 లోపు ఇచ్చిన వారు కూడా ఉన్నారు.



# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-వసతి గృహాలలో శుభ్రత పాటించాలి
-మెనూ ప్రకారం భోజనం అందించాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ : జనవరి 20(ప్రజా జ్యోతి
విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.మంగళవారంనాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ తనఖీలో వసతి గృహంలోనివిద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు వారికి సమగ్రంగా అందుతున్నాయా లేవా అని కలెక్టర్విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో నివసిస్తున్న విద్యార్థినులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి చదువు,ఆరోగ్య పరిస్థితులు, భోజనం నాణ్యత,వసతి సదుపాయాల వివరాలుఅడిగి తెలుసుకున్నారు.భోజనం సమయానికి అందుతోందా,రోజువారి ఆహారం మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదా అనే విషయాలను విద్యార్థినులద్వారా తెలుసుకున్నారు.అనంతరంవంటగది,భోజనశాల,పడక గదులు,మరుగుదొడ్లు,తాగునీటి సదుపాయాన్ని పరిశీలించి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, పారిశుద్యంపై పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని,వంటగది పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులలు ఇవ్వాలని, విద్యార్థినుల ఆరోగ్యంపై పర్యవేక్షణ చేయాలని,అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించాలనితెలిపారు.హాజరు పుస్తకాలు,స్టాక్ రిజిస్టర్లు,ఇతర రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలన్నారు.గిరిజన విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని,ఏవైనా సమస్యలు,లోపాలుంటేవెంటనే జిల్లా యంత్రాంగానికి తెలపాలన్నారు.కలెక్టర్ వెంట గిరిజన సంక్షేమ శాఖ అధికారిఫిరంగి,వసతి గృహ అధికారులు ఉన్నారు.

# 29వ డివిజన్‌లో కాంగ్రెస్ టికెట్ రేసు ఉత్కంఠభరితం

## – బీసీ మహిళా రిజర్వేషన్‌తో అజీజ్–ముజీబ్ మధ్య ప్రధాన పోటీ





**మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్?నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ ఈసారి బీసీ మహిళా రిజర్వేషన్ కేటాయింపుతో రాజకీయంగా హాట్ టాపిక్?గా మారింది. ఈ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం అజీజ్, చంద్ర మౌళి, ముజీబ్ అనే ముగ్గురు నేతలు తమ తమ సతీమణుల పేర్లను ప్రతిపాదిస్తూ టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. డివిజన్?లో ఇప్పటికే రాజకీయ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. పార్టీ నేతలను కలుసుకోవడం, స్థానిక నాయకులతో వరుస సమావేశాలు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఈ ముగ్గురు నేతలు తమ బలాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ అధిష్ఠానం దృష్టిని ఆకర్షించేందుకు వారి అనుచర వర్గాలు కూడా రంగంలోకి దిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇదిలా ఉండగా 29వ డివిజన్‌లో ముస్లిం మైనారిటీ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉండటం టికెట్ రేసుకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ముజీబ్, అజీజ్ మధ్యే ప్రధానంగా గట్టి పోటీ నెలకొన్నట్లు సమాచారం. మైనారిటీ వర్గాల్లో పట్టు, గత రాజకీయ అనుభవం, పార్టీకి చేసిన సేవల ఆధారంగానే టికెట్ ఖరారవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.మరోవైపు బీసీ మహిళా రిజర్వేషన్ కావడంతో మహిళా అభ్యర్థి సామాజిక నేపథ్యం, స్థానిక పరిచయాలు, కుటుంబ రాజకీయ ప్రభావం వంటి అంశాలను కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అన్ని కారణాలతో టికెట్ ఎవరి ఖాతాలో పడుతుందనేది ఇప్పటికీ ఉత్కంఠగానే కొనసాగుతోంది.మొత్తంగా 29వ డివిజన్ కాంగ్రెస్ టికెట్ రేసు రోజురోజుకీ వేడెక్కుతూ స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం చేతుల్లో ఉండగా, టికెట్ ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

# ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

## డాక్టర్.ప్రేమ్ కుమార్ డిమాండ్



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 20:**
ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ అమలు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే అమలు చెయ్యాలని ఆటో డ్రైవర్లకు జీవనం చాలా ఇబ్బందిగా మారిందని అలాగే ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డ్ లు ఇవ్వాలని. వారి పిల్లల ఫీజులు నెల ఖర్చులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి పరిస్థితిలో ఉన్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని లేనిచో లక్షలది మంది ఆటోలతో హైద్రాబాద్ ని దిగ్బంధం చేస్తామని డాక్టర్.ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్వచ్ తెలంగాణకు డివిజన్ 41లో బలమైన అడుగు

- SBI బ్యాంక్ సహకారంతో ఇంటింటా తడి--పొడి చెత్త బకెట్ల పంపిణీ



**మహబూబ్‌నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
స్వచ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ నగరంలోని 41వ డివిజన్‌లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడా చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ చొరవతో, ఎస్?బీఐ బ్యాంక్ వారి సహకారంతో మాజీ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వప్న యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. సద్దలగుండు ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలను పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటి ముందు వచ్చే చెత్తను చెత్త ఆటోలలోనే వేయాలని, తడి చెత్త--పొడి చెత్తను వేరు వేరుగా నిల్వ చేయాలని సూచించారు. దీనిలో భాగంగా గడప గడపకు తడి చెత్త, పొడి చెత్త బకెట్లను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా స్వప్న యాదవ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన నగరాన్ని సాధించవచ్చని తెలిపారు. చెత్త వేర్పాటు అలవాటు చేసుకుంటే పారిశుద్య సమస్యలు తగ్గుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దశరథ్ (రాజుమామా), శ్రీనివాస్ చారి, శామ్యూల్ దాసరి, చక్రధర్, ఖదీర్, శ్యామ్ కుమార్, కిషోర్, టైలర్ అంజి, వెంకటేష్, నాగరాజు, రామరాజు, వేణు, కిట్టు, అనురాధ, భాను ప్రియ, ఉషారాణి, వెంకటలక్ష్మి, ఖనీస్ ఫాతిమా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నాగర్ కర్నూల్ : జనవరి 20 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నుంచి బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులవిద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు,వ్యాపారస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరని ఏ. ఈ మాన్యనాయక్ కోరారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబియా, శుభాకాంక్షలు తెలిపిన బొగ్గు కురుమయ్య



**చిన్నంబావి జనవరి 20 (ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబియా ఎన్నికై, పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య,మాట్లాడుతూ,నితిన్ నబియా నాయకత్వంలో బీజేపీ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి మరింతగా ముందుకు తీసుకెళ్లేలా ఆయన నాయకత్వం దోహదపడుతుందని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా నితిన్ నబియా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు విజయవంతమైన పాలనా కాలం ఉండాలని బొగ్గు కురుమయ్య ఆకాంక్షించారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో గోవృషభ కళ్యాణం

## -అమ్మవారికి అభిషేకాలు-పల్లకి సేవ





**నాగర్ కర్నూల్: జనవరి 20ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ,వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగామంగళవారం 2వ, రోజు దేవాలయంలో గోవు, వృషభ కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేద అర్చకులు,ప్రవీణా చార్యులు,గోపాలాచార్యులు పట్టణానికి చెందిన మిడిదొడ్డి పాండురంగయ్యవరలక్ష్మి దంపతులచే గోవృషభ కళ్యాణాన్ని వేదమంత్రోచరణాల మధ్య నిర్వహించారు.సర్వ దేవతారూపం గోవు అని,గో వృషభ కళ్యాణం చేయడంతో పాడిపంటలు,భోగభాగ్యాలు,అష్టా ఐశ్వర్యాలు,సర్వ కార్యసిద్ధి ప్రాప్తి లభిస్తుందని అన్నారు.కళ్యాణంలోపాల్గొన్న,చూచినా విశేష పుణ్యఫలితం దక్కుతుందన్నారు. అమ్మవారికివిశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి గణపతి పూజ,నవగ్రహపూజ,నవగ్రహ హోమాన్ని నిర్వహించారు.జన్మనిత్యా,గోచారరీత్యా గ్రహాలు శాంతించి విశేష ఫలితం పొందెందుకు నవగ్రహహోమాన్ని నిర్వహించామన్నారు.జ్ఞానసరస్వతి పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన,లింగాష్టకం భక్తులు సామూహికంగా పఠనం చేయగా,ఆలయ ఆవరణలో అమ్మవారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలలు అన్నప్రసాదం సామూహికంగా పంపిణీ చేసి శ్రీ శైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు ప్రత్యేకంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు.బ్రహ్మోత్సవాల 3వ,రోజుబుధవారం గాయత్రి హోమం హోమం,పాఠశాలల విద్యార్థులచే అమ్మవారి అభిషేకాలు,చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాస కార్యక్రమం ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో ఆలయ ప్రధానకార్యదర్శిఎలిమే ఈశ్వరయ్య,సభ్యులు దొడ్ల ఇందుమతి, బాలస్వామి,మిడిదొడ్డి శివశంకర్,ఎల్.వరలక్ష్మి,శారదమ్మ,రవికుమార్,భూపాల్ రెడ్డి,అల్లంపల్లిశివకుమార్,నవీన్ కుమార్,భక్తులు,మహిళలుపాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



## - వైద్య విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

## -ఎస్వీఎస్ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్ జనవరి 20

మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి సామాజిక – వైద్య ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమం మహబూబ్?నగర్ ఎస్?వీఎస్ వైద్య కళాశాలలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీటీసీ డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వాడకం విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుందని అన్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, చదువుపై ఆసక్తి కోల్పోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవుతాయని వివరించారు. భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాల్సిన విద్యార్థులు ఈ అలవాట్లకు బానిసలైతే వారి వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబ గౌరవం, సమాజంలో విలువ కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు.మాదకద్రవ్యాల వాడకం నేరప్రవృత్తికి దారి తీసే ప్రమాదం ఉందని, దీని వల్ల చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సమాజంలో ఎదుర్కొనే మానసిక వేదనను విద్యార్థులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పెంచిన తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టుకోవాలంటే మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాలపై పెరుగుతున్న ఆసక్తి అత్యంత ప్రమాదకరమని అన్నారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలతో చదువుపై దృష్టి సారించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.



# దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీకి దరఖాస్తుల ఆహ్వానం

## – వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల కోసం 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి

**మహబూబ్?నగర్, జనవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో 2024--25 ఆర్థిక సంవత్సరానికి గాను శారీరక దివ్యాంగులు, అంధులు, బధిరులకు ఉచితంగా సహాయక పరికరాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఈ పథకం కింద బ్యాటరీ వీల్?చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, హైబ్రిడ్ వీల్?చైర్ అటాచ్?మెంట్?లు, ల్యాప్?టాప్?లు, ట్యాబ్?లు ఉచితంగా అందజేయనున్నారు. మహబూబ్? నగర్ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో తేది 30-01-2026 లోపు ఆన్?లైన్?లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం తెలిపారు.దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి, నిబంధనల మేరకు అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేస్తుందని పేర్కొన్నారు. అర్హతలు, నియమ నిబంధనల పూర్తి వివరాల కోసం ాఅశ్రీఱఅవ దీవఅవటఱఎఱఖఱతీఎ మీఖఱఖస్త్రవఎవత్ ఓ వీశీఅఱశీతీఱఅస్ర ాఎర్వఎ (ాదీవీమీ) వెబ్?సైట్?ను సందర్శించాలని సూచించారు.

# నూతన బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ శుభాకాంక్షలు



**చిన్నంబావి,జనవరి 20 (ప్రజాజ్యోతి):**

నూతనంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ గారికి బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, నితిన్ నబిన్ నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం అవుతూ దేశవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ గారి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నితిన్ నంబియా గారి పాత్ర కీలకమని అన్నారు.దేశ హితం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా నితిన్ నబిన్ ముందుకు సాగాలని కోరుకుంటూ, ఆయనకు సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

## -ఒకరికి తీవ్ర గాయాలు



**నాగర్ కర్నూల్ :20 జనవరి ప్రజా జ్యోతి**

బిజినపల్లి మండలపరిధిలోని మహా దేవునిపేటకుచెందిన అన్నదమ్ములు శివయ్య, లింగమయ్యలుపనులనిమిత్తం వనపర్తి జిల్లా చీమనగుంటపల్లిగ్రామానికి వెళ్లి వనపర్తికి వస్తుండగా కుక్కను తప్పించబోయి పక్కనేఉన్న విద్యుత్ స్థాబానికిఢీ కొట్టడంతో శివయ్య (30) మృతి చెందగామరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.పూర్తి వివరాలుతెలియాల్సీ ఉంది.